క్లుప్తంగా

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న పెరిక కరణ్‌జయరాజ్

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రజాసంఘాల జాక్ చైర్మన్ పెరిక కరణ్‌జయ రాజ్ కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రివర్గంలో వేముల వీరేశం, మందుల సామేలు, బీర్ల అయిలయ్యకు చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు పెరిక వెంకటేశ్వర్లు, గోలి సైదులు, వడ్డెబోయిన సైదులు, కందుల మోహన్ పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం డాక్టర్ సుమన్‌కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కామిశెట్టి భాస్కర్, బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తూర్పాటి శంకర్, దాచేపల్లి ప్రకాష్, మొగుదాల రమేష్, చింతల సాయిలు, ఉప్పు అంజనేయులు, సుక్క సుదర్శన్, శ్రీనివాసప్రసాద్, అలివేలు, సుభాషిని, జగన్నాథం, యాదగిరి ఉన్నారు.

బస్ షెల్టర్లు లేక అవస్థలు

- హైవే విస్తరణ సమయంలో తొలగింపు
- తిరిగి నిర్మించని హైవే అధికారులు
- రోడ్డుపైన బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు



గుండ్రాంపల్లిలో బస్ షెల్టర్ లేక రోడ్డుపై నిల్చున్న విద్యార్థులు(ఫైల్)

చిట్యాల : హైవేపై వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారి విస్తరణ లేక గతంలో చిట్యాల మండల పరిధిలోని వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడేవారు. హైవే విస్తరణ తరువాత వాహనదారుల కష్టాలు తొలగాయి. కానీ హైవే వెంట గల గ్రామాల ప్రజలకు కష్టాలు వచ్చాయి. హైవే విస్తరణలో భాగంగా గ్రామాల్లో తొలగించిన బస్‌షెల్టర్‌లను తిరిగి నిర్మించలేదు. దీంతో చిట్యాల మండలంలోని హైవే వెంట గ్రామాల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

బస్ షెల్టర్లు లేక...

హైవే విస్తరణ సమయంలో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో రహదారి వెంట ఉన్న బస్‌షెల్టర్‌లను తొలగించారు. కానీ నేటికీ తిరిగి నిర్మించలేదు. హైవే నిర్మాణం పూర్తయి సుమారు పదేళ్లు కావొస్తున్నా గ్రామాల్లో తొలగించిన బస్‌షెల్టర్లను మాత్రం తిరిగి నిర్మించలేదు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు హైవేపై లేదా సర్వీస్ రోడ్లపైనే బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. అంతేకాకుండా చిట్యాల పట్టణం హైవేపై సుమారు రెండు కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉంది. కానీ చిట్యాలలో బస్‌స్టేషన్ ఎదుట మాత్రమే సర్వీస్ రోడ్డులో బస్‌షెల్టర్‌ను నిర్మించారు, మరోచోట నిర్మించాల్సిన అవసరం ఉన్నా బస్‌షెల్టర్‌లను నిర్మించలేదు. ప్రయాణికులు సర్వీస్ రోడ్లపైనే నిరీక్షించాల్సి వస్తోంది. దీంతో పలు సందర్భాల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. హైవేపై గల అన్ని గ్రామాల్లో వెంటనే బస్‌షెల్టర్‌లను నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. మరోవైపు వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామల్లో బస్‌షెల్టర్లు నిర్మించినప్పటికీ కొన్ని ఆర్టీసీ బస్సులు బస్‌షెల్టర్ వద్దకు రావడం లేదు. దీంతో ప్రయాణికులు బస్సుల కోసం హైవేపైకి వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. పెద్దకాపర్తి వద్ద ఇలాంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. అవసరమైన చోట బస్‌షెల్టర్లను నిర్మించడంతో పాటు తగిన కుర్చీలు, లైటింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.

హైవేపై నిలబడాల్సి వస్తోంది



గుండ్రాంపల్లి గ్రామంలో బస్‌షెల్టర్‌ను హైవే విస్తరణలో తొలగించారు. కానీ తిరిగి నిర్మించలేదు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులంతా బస్సుల కోసం హైవేపై నిలబడాల్సి వస్తోంది. కొన్నిమార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామంలో హైవే రోడ్డుకు ఇరువైపులా బస్‌షెల్టర్లు నిర్మించాలి.

–చెరుకు రాములింగం, గుండ్రాంపల్లి

కౌంటింగ్‌లో ప్రతి రౌండ్‌లోను కోమటిరెడ్డికి ఆధిక్యం

నల్లగొండ: నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఐదోసారి ఘన విజయం సాధించారు. నల్లగొండ నియోజక వర్గంలో నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ మండలం, కనగల్, తిప్పర్తి మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో ఎప్పుడు లేని విధంగా మూడు మండలాల్లోని అన్ని గ్రామాలతోపాటు నల్లగొండ పట్టణంలోని 48 వార్డుల్లోనూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అత్యధిక ఓట్లు సాధించారు. నల్లగొండ నియోజకవర్గంలో ఉన్న 284 బూత్‌లలో 12 బూత్‌లు మినహా మిగిలిన అన్ని బూత్‌లలోను బీఆర్‌ఎస్ అభ్యర్థి కంటే అధిక ఓట్లు సాధించారు. కౌంటింగ్‌లో ప్రతి రౌండ్‌లోను కోమటిరెడ్డి ఆధిక్యం కనబరిచారు.మొదటి రౌండ్ మొదలుకుని చివరి రౌండ్ వరకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యర్థి కంటే అత్యధిక ఓట్లు సాధించారు.

రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు..

రౌండ్లు	కోమటిరెడ్డి	భూపాల్‌రెడ్డి	కోమటిరెడ్డి మెజార్టీ
1వ	6121	2931	3190
2వ	4382	2165	2217
3వ	5247	2705	2542
4వ	4903	2572	2331
5వ	5292	2246	3046
6వ	6976	2423	4553
7వ	5697	2274	3423
8వ	5069	2271	2798
9వ	4507	2347	2160
10వ	3914	2119	1665
11వ	5579	2119	3460
12వ	4781	2555	2226
13వ	5513	2555	2958
14వ	4406	2489	1917
15వ	5341	3028	2313
16వ	4611	2912	1699
17వ	4473	2683	1790
18వ	5488	3138	2350
19వ	5248	3093	2155
20వ	4999	2841	2158
21వ	1626	935	691

మునుగోడులో ప్రతి రౌండ్‌లో కాంగ్రెస్‌దే ఆధిక్యం

మునుగోడు: అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కౌంటింగ్‌లో ప్రతి రౌండ్‌లో ఆధిక్యం సాధించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మొత్తం 7 మండలాల్లో 307 పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేసి అధికారులు పోలింగ్ నిర్వహించారు. ఒక్కో రౌండ్‌కు 14 బూత్‌ల చొప్పున లెక్కించగా మొత్తం 22 రౌండ్లలో కౌంటింగ్ పూర్తయింది. కౌంటింగ్‌లో మొదటిరౌండు నుంచి చివరి రౌండ్ వరకు రాజగోపాల్ రెడ్డి ఆధిక్యం కనబరిచారు. రెండు రౌండ్లలో తప్ప మిగిలిన 20 రౌండ్లలో వెయ్యికిపైగా ఓట్ల ఆధిక్యం సాధించారు.

రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు..

రౌండ్	మొత్తం ఓట్లు	కాంగ్రెస్	బీఆర్‌ఎస్	ఆధిక్యం
1.	10177	4268	349	919
2.	10368	3578	3229	1268
3.	11822	5929	3539	2390
4.	11271	5533	3410	2123
5.	11824	5175	3835	1340
6.	8142	3984	2873	1111
7.	8809	3472	2908	564
8.	22521	6011	3492	2519
9.	9496	4729	2886	1843
10.	11338	6644	3844	2805
11.	11635	6556	3999	2557
12.	10356	5987	3565	2422
13.	10688	5978	3685	2293
14.	11047	5783	4020	1763
15.	11235	6057	4163	1894
16.	10132	5563	3643	1920
17.	11847	6072	4203	1869
18.	11505	6222	4072	2150
19.	10123	5335	3815	1520
20.	9721	5323	3567	1756
21.	8852	5136	2940	2196
22.	9750	5341	3606	1735

ఎన్టీఆర్ మెజార్టీని బ్రేక్ చేసిన కోమటిరెడ్డి

- నల్లగొండ నియోజకవర్గానికి 17సార్లు ఎన్నికలు
- 1985లో ఎన్టీఆర్‌కు 31587 ఓట్ల మెజార్టీ
- 2023లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 54,332 ఓట్ల మెజార్టీ

నల్లగొండ: నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మెజార్టీని బ్రేక్ చేశారు. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేల్లో 1985లో నల్లగొండ నుంచి పోటీ చేసిన ఎన్టీఆర్ 31587 ఓట్ల మెజార్టీ సాధించారు. ఆ తర్వాత ఇప్పటి వరకు గెలుపొందిన వారు ఎవరు కూడా ఆ మెజార్టీని దాటి రాలేదు. ప్రస్తుతం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ఎన్టీఆర్‌కు వచ్చిన మెజార్టీని బ్రేక్ చేస్తూ నియోజక వర్గంలో చరిత్ర సృష్టించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 54,332 ఓట్ల మెజార్టీ సాధించి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా నిలిచారు.

గెలిచిన సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప అభ్యర్థి	పార్టీ	ఆధిక్యం
2023	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	కె. భూపాల్‌రెడ్డి	బీఆర్‌ఎస్	54332
2018	కె.భూపాల్‌రెడ్డి	టీఆర్‌ఎస్	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	23698
2014	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	కె. భూపాల్‌రెడ్డి ఇండిపెండెంట్		10000
2009	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	ఎన్. నర్సింహారెడ్డి	సీపీఎం	8377
2004	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	జి. సుఖేందర్‌రెడ్డి	టీడీపీ	22738
1998	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	ఎన్. నర్సింహారెడ్డి	సీపీఎం	4440
1994	ఎన్.నర్సింహారెడ్డి	సీపీఎం	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	29163
1989	ఎం. రఘుమారెడ్డి	టీడీపీ	గుత్తా మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	3398
1985	జి.రుద్రమదేవి (ఉప ఎన్నిక)	టీడీపీ	జి. మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	8489
1985	ఎన్టీ రామారావు	టీడీపీ	ఎం. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	31587
1983	గుత్తా మోహన్‌రెడ్డి	స్వతంత్ర	జి.రుద్రమదేవి	టీడీపీ	6639
1978	గుత్తా మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	చకిలం శ్రీనివాసరావు	జనతా	4173
1972	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	కేపీ. రెడ్డి	సీపీఎం	9672
1967	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	బిపా ఎల్లమంద	సీపీఎం	6793
1962	బి. ధర్మభిక్షం	సీపీఐ	మహ్మద్ మరూఫ్	కాంగ్రెస్	9673
1957	వెంకటరెడ్డి	పీడీఎఫ్	కేఆర్ రెడ్డి	కాంగ్రెస్	4558
1952	కె.రమాదేవి(ద్వి)	పీడీఎఫ్	కేఆర్ రావు	కాంగ్రెస్	19691
1952	లక్ష్మయ్య	పీడీఎఫ్	ఎం సాయిలు	కాంగ్రెస్	27269

అభ్యర్థులు మారినా.. ఓటర్ల తీర్పు మారలేదు



వేముల వీరేశం



చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో అభ్యర్థులు మారిన ఓటర్ల తీర్పు మాత్రం మారలేదు. 2018 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన వేముల వీరేశంపై కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసిన చిరుమర్తి లింగయ్య 7500 ఓట్ల మెజర్టీతో గెలుపొందారు. గెలిచిన కొద్ది రోజులకే చిరుమర్తి లింగయ్య టీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్యపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం 68,839 ఓట్ల మెజార్టీతో గెలిచారు. గత ఎన్నికలు, ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు ఒక్కరే కానీ వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేశారు. గతంలో, ప్రస్తుతం నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులు గెలిచారు. అభ్యర్థులు మారినా ప్రజలు మాత్రం మారకుండా కాంగ్రెస్ పార్టీని గెలించడం గమనార్హం.అభ్యర్థుల వివరాలు

2009 ఎన్నికల్లో సీపీఎం నుంచి పోటీ చేసిన మామిడి సర్వయ్యపై కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసిన చిరుమర్తి లింగయ్యను ప్రజలు గెలిపించారు.

2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్యపై టీఆర్‌ఎస్ నుంచి పోటీచేసిన వేముల వీరేశాన్ని ప్రజలు గెలిపించారు.

2018 ఎన్నికల్లో టీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన వేముల వీరేశంపై కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్య గెలిచారు.

2023 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్యపై కాంగ్రెస్ నుంచి పోటీచేసిన వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు గెలిపించారు, గత నాలుగు ఎన్నికల్లో మూడుమార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం



గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డిలను సన్మానిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నల్లగొండ: నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతో పాటు పార్టీ కార్యకర్తలందరికీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం పట్ల గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నల్లగొండలోని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బొకేలు అందజేసి శాలువాలతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపు కోసం రాత్రింబవళ్లు పనిచేయడంతోనే 54 వేలకు పైగా భారీ మెజార్టీ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కత్తుల కోటి, ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, మామిడి కార్తీక్, నాగేశ్వర్ రావు, పుట్ట వెంకన్న, గూడ శివకుమార్, సుంకి మల్లేష్, తాటి శ్రీను, పాలేరు వీరేశం, పున్న రమేష్, కర్నాటి మచ్చగిరి, గుర్రం వెంకన్న, సూరపల్లి భద్రయ్య, మహేష్, సురేష్, నరేష్, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివుడికి రుద్రాభిషేకం



రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): కార్తీక సోమవారం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ క్రాంతినగర్‌లో గల శివ పంచాయతన రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక రుద్రాభిషేకం దీపోత్సవం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజాలింగయ్య, అల్లి సుభాష్, సాయిశ్రీ, కోట నాగరాజు, రంగయ్య, కర్నాటి విజయ్‌కుమార్, మెట్టు సతీష్, పాగాకు నాగరాజు, సుదర్శన్‌రెడ్డి, కర్త, సునిత, శ్రీదేవి, నిత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్‌కు 7,749 ఓట్ల ఆధిక్యం



కొంపల్లిలో ఓట్లు వేయడానికి బారులుదీరిన మహిళలు(ఫైల్)

మునుగోడు : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం లభించింది. మునుగోడు మండలంలో మొత్తం 36,816 మంది ఓటర్లు ఉండగా 33,825 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 19,520 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి 11,771 ఓట్లు, బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డికి 1062 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 7749 ఓట్ల మెజార్టీ వచ్చింది. మండలంలోని 26 గ్రామాల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత లభించింది. బీఆర్‌ఎస్ పార్టీకి ఏ ఒక గ్రామంలో కూడా ఆధిక్యం రాలేదు.


గ్రామాల వారీగా కాంగ్రెస్‌కు ఆధిక్యం

కల్వలపల్లిలో 619, పులిపలుపులలో 452, గంగొరిగూడెంలో 9, జమస్థాన్‌పల్లిలో 4, సింగారంలో 338, కచలాపురంలో 111, రత్తిపల్లిలో 62, ఊకొండిలో 553, పలివెలలో 474, ఇప్పర్తిలో 325, కిష్టాపురంలో 118, కోతులారంలో 19, చల్మెడలో 426, కల్వకుంట్లలో 66, కొంపల్లిలో 580, చీకటిమామిడిలో 263, ఎల్గలగూడెంలో 276, చొల్లేడులో 117, మునుగోడులో 1718, రావిగూడెంలో 62, జక్కలవారిగూడెంలో 41, గుండ్లోరిగూడెంలో 37, గూడపూర్‌లో 169, కొరటికల్‌లో 710, దుబ్బకాల్వలో 113, సోలిపురంలో 87 ఓట్ల ఆధిక్యం వచ్చింది.


చెర్వుగట్టు ఆలయంలో కార్తీక పూజలు

నార్కట్‌పల్లి : కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు, అభిషేకలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. దేవాలయం ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సురేష్ శర్మ, శ్రీకాంత్ శర్మ, సతీష్‌శర్మ, సిద్ధాంత శర్మ, నాగయ్య శర్మ, జగదీష్‌శర్మ, శశిధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టుపైన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వాహనాలను పైకి అనుమతించలేదు.

మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



చిట్యాల : కొబ్బరికాయలు కొడుతున్న నాయకులు



కనగల్ : దర్వేశిపురం ఆలయంలో..

చిట్యాల: నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం ఘన విజయం సాధించడంతో పలువురు కాంగ్రెస్ నాయకులు చిట్యాలలోని శ్రీ కనకదుర్గా ఆలయం, ముత్యాలమ్మ గుడి వద్ద సోమవారం కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. గొడుగు అనిల్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాను, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముదాల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, కర్నాటి లింగస్వామి, ఏర్పుల పరమేష్, బొబ్బల రాంరెడ్డి, తాడూరి చంద్రం, జిట్ట భిక్షం, నల్ల అశోక్, పెద్దులు పాల్గొన్నారు.

దర్వేశిపురంలో ఆలయంలో పూజలు

కనగల్ : నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో జి యడవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్ కాడింగు దేవేందర్, కేపీఆర్ సోషల్ మీడియా అధ్యక్షుడు పోలె విజయ్‌కుమార్, కొర్వి వెంకన్న, చొప్పరి శీను, కొర్వి లింగస్వామి, కొర్వి సైదులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో మండలాల వారీగా ఓట్ల వివరాలు

నకిరేకల్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై భారీ ఆధిక్యంతో విజయం సాధించారు.

నకిరేకల్‌లో కాంగ్రెస్‌కు 15969 ఆధిక్యం

అసెంబ్లీ ఎన్నికల్లో మున్సిపాలిటీతోపాటు నకిరేకల్ మండలంలో కాంగ్రెస్‌కు భారీ ఆధిక్యత లభించింది. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్‌కు 12,698 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్‌కు 52121 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్‌కు 7477 ఆధిక్యం వచ్చింది. మండలవ్యాప్తంగా 17 గ్రామాల్లో 8,492 ఓట్లు కాంగ్రెస్‌కు ఆధిక్యం వచ్చింది. నకిరేకల్ మున్సిపాలిటీ, మండలం మొత్తం 15,969 ఆధిక్యం లభించింది. మండలంలో అత్యధికంగా చందుపట్లలో 1474 కాంగ్రెస్‌కు లీడ్ వచ్చింది. ఇక్కడ కాంగ్రెస్‌కు 1888, బీఆర్‌ఎస్‌కు 414 వచ్చాయి. మర్రూరులో కాంగ్రెస్‌కు 1033, బీఆర్‌ఎస్‌కు 317 వచ్చాయి. కాంగ్రెస్‌కు 716 లీడ్ వచ్చింది. మంగళపల్లి, నర్సింహాపురంలలో కాంగ్రెస్‌కు 1583, బీఆర్‌ఎస్‌కు 584 వచ్చాయి. కాంగ్రెస్‌కు 999 లీడ్ వచ్చింది. గొరెంకలపల్లి, మోదినిగూడెం కలిపి 1234 కాంగ్రెస్‌కు రాగా, బీఆర్‌ఎస్‌కు 586 వచ్చాయి. కాంగ్రెస్‌కు ఆధిక్యం 648 , మండలాపురంలో కాంగ్రెస్‌కు 562, బీఆర్‌ఎస్‌కు 253 రాగా 309 కాంగ్రెస్‌కు లీడ్, నోములలో కాంగ్రెస్‌కు 2110, బీఆర్‌ఎస్‌కు 976 రాగా 1134 కాంగ్రెస్‌కు ఆధిక్యం, పాలెంలో కాంగ్రెస్‌కు 906, బీఆర్‌ఎస్‌కు 338 రాగా 568 కాంగ్రెస్‌కు ఆధిక్యం, ఓగోడు, నడిగూడెంలో కాంగ్రెస్‌కు 1365 రాగా, బీఆర్‌ఎస్ 494, కాంగ్రెస్‌కు 871 ఓట్ల ఆధిక్యం, వలభాపురంలో కాంగ్రెస్‌కు 519, బీఆర్‌ఎస్‌కు 473, కాంగ్రెస్‌కు 46 లీడ్, కడపర్తిలో కాంగ్రెస్‌కు 1089, బీఆర్‌ఎస్‌కు 897, కాంగ్రెస్‌కు 192 ఆధిక్యం, చందంపల్లి, గొల్లగూడెంలలో కాంగ్రెస్‌కు 937, బీఆర్‌ఎస్‌కు 266, కాంగ్రెస్‌కు 671 ఆధిక్యం, నెల్లిబండలో కాంగ్రెస్‌కు 547, బీఆర్‌ఎస్‌కు 169, కాంగ్రెస్‌కు ఆధిక్యం 378 వచ్చింది. తాటికల్‌లో కాంగ్రెస్‌కు 1279, బీఆర్‌ఎస్‌కు 793 రాగా కాంగ్రెస్‌కు 486 ఓట్ల ఆధిక్యం వచ్చింది.

కేతేపల్లి మండలంలో..

కేతేపల్లి: నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కేతేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి 7,378 ఓట్ల ఆధిక్యం లభించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంకు 16098 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 8,660 ఓట్లు పోలయ్యాయి. మండల వ్యాప్తంగా 16 గ్రామాలు ఉండగా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం లభించింది. అత్యధికంగా కొప్పోలులో 961 ఓట్ల ఆధిక్యం వచ్చింది. ఇక్కడ కాంగ్రెస్‌కు 1429 ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 468 ఓట్లు వచ్చాయి. కేతపల్లిలో కాంగ్రెస్‌కు 1940, బీఆర్‌ఎస్ 1072 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 868 ఓట్ల ఆధిక్యత వచ్చింది. బొప్పారంలో కాంగ్రెస్ 785 ఓట్లు, బీఆర్‌ఎస్ 240 ఓట్లు, ఆధిక్యత 545, గుడివాడలో కాంగ్రెస్‌కు 1456, బీఆర్‌ఎస్‌కు 844, ఆధిక్యత 612, ఇప్పలగూడెంలో కాంగ్రెస్‌కు 373, బీఆర్‌ఎస్‌కు 211, ఆధిక్యత 162, ఇనుపాములలో కాంగ్రెస్‌కు 1560, బీఆర్‌ఎస్‌కు 847, ఆధిక్యత 713, కొర్లపహాడ్‌లో కాంగ్రెస్‌కు 968, బీఆర్‌ఎస్‌కు 373, ఆధిక్యత 595, బండపాలెంలో కాంగ్రెస్‌కు 343, బీఆర్‌ఎస్‌కు 273, ఆధిక్యత 70, కొండకిందిగూడెంలో కాంగ్రెస్‌కు 510, బీఆర్‌ఎస్‌కు 311, ఆధిక్యత 199, చెరుకుపల్లిలో కాంగ్రెస్‌కు 1151, బీఆర్‌ఎస్‌కు 808, ఆధిక్యత 343, తుంగతుర్తిలో కాంగ్రెస్‌కు 1122, బీఆర్‌ఎస్‌కు 825, ఆధిక్యత 297, భీమారంలో కాంగ్రెస్‌కు 1370, బీఆర్‌ఎస్‌కు 934, ఆధిక్యత 436, ఉప్పలపహాడ్‌లో కాంగ్రెస్‌కు 567, బీఆర్‌ఎస్‌కు 281, ఆధిక్యత 286, చీకటిగూడెంలో కాంగ్రెస్‌కు 507, బీఆర్‌ఎస్‌కు 377, ఆధిక్యత 130, కొత్తపేటలో కాంగ్రెస్‌కు 1128, బీఆర్‌ఎస్‌కు 434, ఆధిక్యత 694, కాసనగోడులో కాంగ్రెస్‌కు 829, బీఆర్‌ఎస్‌కు 362, కాంగ్రెస్‌కు 467 ఓట్ల ఆధిక్యత వచ్చింది.

చిట్యాలలో కాంగ్రెస్‌కు 11207 ఓట్ల అధిక్యం

చిట్యాల: నకిరేకల్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో చిట్యాల మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం 11207 ఓట్ల అధిక్యం సాధించారు. చిట్యాల మున్సిపాలిటీతో పాటు 18 గ్రామ పంచాయతీల్లో కలిసి 46,831 ఓట్లకుగాను 40,894 ఓట్లు పోలయ్యాయి. వీటిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంకు 23745 ఓట్లు సాధించగా బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య 12,538 ఓట్లు సాధించారు. మిగిలిన 4611 ఓట్లను ఇతరులు, నోటాకు లభించాయి. మండల వ్యాప్తంగా 52 పోలింగ్ బూత్‌లలో ఒక పోలింగ్ బూత్ మినహాయించి అన్ని బూత్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అధిక్యంలోనే ఉన్నారు.

గ్రామాల వారీగా

చిట్యాల మండలంలోని నుంకెనెపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థికి 494 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 533 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 39 ఓట్ల అధిక్యం లభించింది. గుండ్రాంపల్లిలో బీఆర్‌ఎస్ పార్టీకి 732, కాంగ్రెస్ పార్టీకి 1534 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 802 అధిక్యం, ఏపూరులో బీఆర్‌ఎస్ పార్టీకి 592, కాంగ్రెస్ 1021 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 729 ఓట్లు అధిక్యం, పేరేపల్లిలో బీఆర్‌ఎస్ 544 ఓట్లు రాగా, కాంగ్రెస్ 521 ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థికి 23 ఓట్లు అధిక్యం, పిట్టంపల్లిలో బీఆర్‌ఎస్ పార్టీకి 402 ఓట్లు రాగా, కాంగ్రెస్ 522 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 150 ఓట్ల అధిక్యం, వెలిమినేడులో బీఆర్‌ఎస్ 1181, కాంగ్రెస్ 2315, కాంగ్రెస్ అభ్యర్థికి 1134 అధిక్యం, బొంగోనిచెర్వులో బీఆర్‌ఎస్ 155, కాంగ్రెస్ 245, కాంగ్రెస్ అభ్యర్థికి 90 ఓట్లు అధిక్యం, పెద్దకాపర్తిలో బీఆర్‌ఎస్ 707,, కాంగ్రెస్ 1465, కాంగ్రెస్ అభ్యర్థికి 758 ఓట్లు అధిక్యం, ఆరెగూడెంలో బీఆర్‌ఎస్ 290,, కాంగ్రెస్ 699, కాంగ్రెస్ అభ్యర్థికి 409 ఓట్లు అధిక్యం, చిన్నకాపర్తిలో బీఆర్‌ఎస్ 431, కాంగ్రెస్ 1539, కాంగ్రెస్ అభ్యర్థికి 1108 అధిక్యం, బోయగుబ్బలో బీఆర్‌ఎస్ 192, కాంగ్రెస్ 451, కాంగ్రెస్ అభ్యర్థికి 259 అధిక్యం, తాళ్లవెల్లెంలలో బీఆర్‌ఎస్ 688, కాంగ్రెస్ 1349, కాంగ్రెస్ అభ్యర్థికి 660 ఓట్లు అధిక్యం, ఎలికట్టెలో బీఆర్‌ఎస్ 604, కాంగ్రెస్ 732, కాంగ్రెస్ అభ్యర్థికి 128 అ ధిక్యం, ఉరుమడ్ల గ్రామంలో బీఆర్‌ఎస్ 848, కాంగ్రెస్ 1405, కాంగ్రెస్ అభ్యర్థికి 557 అధిక్యం, నేరడలో బీఆర్‌ఎస్ 628, కాంగ్రెస్ 1674, కాంగ్రెస్ పార్టీకి 1046 ఓట్లు అధిక్యం, వట్టిమర్తిలో బీఆర్‌ఎస్‌కు 426, కాంగ్రెస్‌కు 963, కాంగ్రెస్ పార్టీకి 537 ఓట్లు అధిక్యం, వనిపాకలలో బీఆర్‌ఎస్ 389, కాంగ్రెస్ 1133, కాంగ్రెస్ అభ్యర్థికి 744 ఓట్ల అధిక్యం, చిట్యాల మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు 3235, కాంగ్రెస్‌కు 5614, కాంగ్రెస్ అభ్యర్థికి 2379 అధిక్యం వచ్చింది.



కట్టంగూర్ : సంబరాలు చేసుకుంటున్న నాయకులు(ఫైల్)

కట్టంగూర్‌లో కాంగ్రెస్‌కు 10,003 ఆధిక్యం

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీకి కట్టంగూర్ మండలంలో 10,003 ఓట్ల భారీ ఆధిక్యత లభించింది. మండలంలో 36,642 ఓట్లకు గాను 32,439 ఓట్లు పోలయ్యాయి. 22 గ్రామ పంచాయతీల్లో 40 బూత్‌లు ఉండగా మల్లారం జీపీ బూత్ మినహా మిగతా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంకు 19,641 ఓట్లు పోలుకాగా బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 9,638 ఓట్లు పోలయ్యాయి. కట్టంగూర్‌లో కాంగ్రెస్‌కు 3109, బీఆర్‌ఎస్‌కు 1407, బొల్లేపల్లిలో కాంగ్రెస్‌కు 1117, బీఆర్‌ఎస్ 624, రామచంద్రాపురంలో కాంగ్రెస్ 397, బీఆర్‌ఎస్ 210, అయిటిపాములలో కాంగ్రెస్‌కు 1919, బీఆర్‌ఎస్ 949, రసూల్‌గూడెంలో కాంగ్రెస్‌కు 523, బీఆర్‌ఎస్ 243, చెర్వుఅన్నారంలో కాంగ్రెస్‌కు 1127, బీఆర్‌ఎస్‌కు 373, పిట్టంపల్లిలో కాంగ్రెస్ 775, బీఆర్‌ఎస్‌కు 507, ఇస్మాయిల్‌పల్లిలో కాంగ్రెస్‌కు 476, బీఆర్‌ఎస్‌కు 297, పామనగుండ్లలో కాంగ్రెస్‌కు 432, బీఆర్‌ఎస్‌కు 390, ఎరసానిగూడెంలో కాంగ్రెస్ పార్టీకి 563, బీఆర్‌ఎస్‌కు 216, పరడలో కాంగ్రెస్ 1148, బీఆర్‌ఎస్‌కు 462, ఈదులూరులో కాంగ్రెస్‌కు 1457, బీఆర్‌ఎస్‌కు 659, నారెగూడెంలో కాంగ్రెస్‌కు 633, బీఆర్‌ఎస్‌కు 259, వందెనపల్లిలో కాంగ్రెస్‌కు 428, బీఆర్‌ఎస్‌కు 229, కురుమర్తిలో కాంగ్రెస్‌కు 1155, బీఆర్‌ఎస్‌కు 490, మునుకుంట్లలో కాంగ్రెస్‌కు 984, బీఆర్‌ఎస్‌కు 566, కలిమెరలో కాంగ్రెస్‌కు 872, బీఆర్‌ఎస్‌కు 285, దుగినవెల్లిలో కాంగ్రెస్‌కు 863, బీఆర్‌ఎస్‌కు 388, ముత్యాలమ్మగూడెంలో 1005, బీఆర్‌ఎస్ 476,గార్లబాయిగూడెంలో కాంగ్రెస్‌కు 485, బీఆర్‌ఎస్‌కు 345, మల్లారంలో కాంగ్రెస్‌కు 173, బీఆర్‌ఎస్‌కు 260 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి నకిరేకంటి మొగులయ్యకు 660, బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని 404, నోటాకు 124 ఓట్లు వచ్చాయి.

నార్కట్‌పల్లిలో కాంగ్రెస్‌కు 12,283 మెజార్టీ

నార్కట్‌పల్లి : నకిరేకల్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక్యత కనబర్చింది. నార్కట్‌పల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలకుగాను 58 పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీకి 22,691 ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్ పార్టీకి 10,408 ఓట్లు వచ్చాయి. మండలంలో మొత్తం కాంగ్రెస్ పార్టీకి 12,283 ఓట్ల మెజార్టీ వచ్చింది. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్‌కు 3336 ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 1659 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 1677 ఓట్ల మెజార్టీ వచ్చింది. అమ్మనబోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 931 ఓట్ల మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి 1632 ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 701 ఓట్లు వచ్చాయి. బి వెల్లంలలో కాంగ్రెస్ పార్టీకి 1484 ఓట్లు రాగా బీఆర్‌ఎస్ పార్టీకి 782 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 702 ఓట్లు మెజార్టీ వచ్చింది.